# గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఏ .సంతోష్ రెడ్డి

## క్రిమినల్ పిటిషన్ నెంబరు.6400 మరియు 7242/2013

**ఉమ్మడి ఉత్తర్వు:**

మియాపూర్ లోని 9వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పి.ఆర్.సి. నెం.123/2013లో నమోదయిన ప్రొసీడింగులను రద్దు చేయాల్సిందిగా అభ్యర్ధిస్తూ నేరశిక్షాస్మృతి (సిఆర్‌పిసి) సెక్షన్ 482 కింద పిటిషనరులు ఎ2 మరియు ఎ4 క్రిమినల్ పిటిషన్ నంబరు 6400/2013 దాఖలు చేశారు.

2. మియాపూర్ లోని 9వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పిఆర్‌సి నంబరు.123/2013లో నమోదయిన ప్రొసీడింగులను రద్దు చేయాల్సిందిగా అభ్యర్ధిస్తూ నేర శిక్షాస్మృతి (పిఆర్‌సి) సెక్షన్ 482 కింద పిటిషనరు ఎ3 క్రిమినల్ పిటిషన్ నెంబరు.7242/2013 దాఖలు చేశారు.

3. ఈ రెండు క్రిమినల్ పిటిషన్లు ఒకటే నేర సంఖ్య ఆధారంగాను మరియు ఒకటే పిఆర్‌సి ద్వారా ఉత్పనమైనందున వాటిని ఉమ్మడి ఉత్తర్వుల ద్వారా పరిష్కరించదమైనది.

4. ప్రస్తుత రెండో ప్రతివాది మియాపూర్ లోని 9వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కంప్లైంట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం .. ప్రకాశం జిల్లా ఒంగోలు గాంధీ బజారులోని గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో 14-12-2006 న ఆమె వివాహం ఎ1తో జరిగింది. ఆ సమయంలో నిందితునికి రూ.5లక్షలు నగదు, 25 తులాల బంగారం నగలు కట్నంగా ఇచ్చారు. పెళ్లి అయిన మొదటి రోజు నుంచే ఆమె పై అనుమానంతో అత్త, ఇతర కుటుంబ సభ్యులు ఏదో వంకన ఆమెను వేధించసాగారు. అదనపు కట్నం కోసం ఎ1 తరుచూ తనను శరీరకంగా, మానసికంగా వేధించసాగడని ఆమె

పేర్కొంది.వైవాహిక జీవితం గడిపే నిమిత్తం 2007 ఫిబ్రవరి మాసంలో ఆమె ఒంగోలు లోని తన అత్త మామల (భర్త తల్లి దండ్రుల) ఇంటికి వెళ్లింది. ఎ1 వేధింపులు కొనసాగించడమే కాకుండా, రోజు మద్యం తాగి ఇంటికి వచ్చి ఆమె దుస్తులు ఊడదీసి మరుసటి రోజు తెల్లవారు జాము వరకు కొట్టేవాడు. వాళ్లు దబాయించి అడగడంతో పెళ్లి వేళ కోరిన కట్నకానుకలన్నీ ఇచ్చినా ఆమె తండ్రి 20-04-2007న అదనపు కట్నంగా రూ.3 లక్షలు ఇచ్చాడు. ఎ4 భర్త ఎ3 ఆమె పట్ల సానుభూతిని వ్యక్త పరుస్తూ ఆమెను బలవంతంగా ఒడిలోకి తీసుకుని తాకే ప్రయత్నం చేశాడు. ఆమె అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రతిఘటించి పారిపోయే ప్రయత్నం చేయగా తమ కుటుంబం మొత్తం ఎ1ను సమర్థిస్తామని చెప్పాడు. జరిగిన విషయం ఆమె బయట పెట్టగానే కుటుంబం మొత్తం అతడినే బలపరుస్తామని, అందువల్ల అతన్ని సంతృప్తి పరచడం మినహా మరో మార్గం లేదంటూ ఆమెను హెచ్చరించడంతో అతను ఆమె రవికను లాగేశాడు. చాలా కష్టంతో, రెండవ ప్రతివాది రోకలితో దెబ్బ వేయడంతో అతను గాయపడ్డాడు. ఈ వ్యవహారం గురించి ఆమె ఎ1 ఇంకా తన మామగారి దృష్టికి తీసుకెళ్లింది. వాళ్లు ఎ3 మరియు ఎ4 ఇరువురినీ పిలిపించారు. ఆ తర్వాత అంతా కలసి ఆమె నోరు నొక్కి విచక్షణ రహితంగా కొట్టారు. ఆ తర్వాత, 28-02-2007న ఎ1 ఆమెను హైదరాబాద్ తీసుకువచ్చి పుట్టింట్లో వదిలేశాడని కూడా ఆమె వివరించింది.

5. రెండో ప్రతివాది ఇంకా వివరిస్తూ.. ఆమె అత్త ఇంటి పనులు చేయాల్సిందిగా బలవంతం చేస్తూ తనని ఉద్దేశపూర్వకంగా తప్పు పడుతూ దుర్భాషలాడ సాగింది. 2011 జూన్ మాసంలో, వరుసకు సోదరుడు అయ్యే వ్యక్తితో కలిసి ఎ4 తన ఇంటికి వచ్చి అదనపు కట్నం గనక ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ బెదిరించాడు. 16-03-2012 అర్ధరాత్రి ఆమె భర్త ఆమె తండ్రిని సంప్రదిస్తూ ఆమెను తన వద్దకు వచ్చేలా నచ్చ జెప్పి పంపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ బెదిరించాడు. నిర్దేశించిన

ఫిర్యాదు ఆధారంగా, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్స్ 498–ఎ, 354 మరియు వరకట్న నిషేధ చట్టం సెక్షన్స్ 3 మరియు 4 కింద శిక్షర్హమైన నేరాలకు గాను క్రైమ్ నెంబరు. 203/2012గా కేసు నమోదు చేయబడింది. దర్యాప్తు పూర్తయిన తరువాత, శిక్షర్హమైన నేరాల క్రింద పిటిషనరులు ఎ1, ఎ 2 మరియు ఎ 4 లకు వ్యతిరేకముగా చార్జి షీట్ దాఖలైనది. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్స్ 498–ఎ, 354 మరియు వరకట్న నిషేధ చట్టం సెక్షన్స్ 3 మరియు 4 కింద శిక్షర్హమైన నేరాలకు గాను, ఎ 3 కి వ్యతిరేకముగా మియాపూర్ లోని Xవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పి.ఆర్.సి. నెం.123/2013 గా కేసు నమోదైనది. దీనివల్ల వ్యధితుడై, ప్రస్తుత క్రిమినల్ పిటిషన్లు దాఖలయ్యాయి.

6. పిటిషనరుల తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది శ్రీ టి.ప్రద్యుమ్న కుమార్ రెడ్డి,1వ ప్రతివాది– రాష్ట్రం తరపున విద్యావంతుడైన సహాయక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను విన్నాము. 2వ ప్రతివాది తరపున ఎవరూ ప్రాతినిధ్యం వహించలేదు. రికార్డులోని విషయాలను పరిశీలించాము.

7. పిటిషనరుల తరపున సీనియర్ న్యాయవాది వాదనలను వినిపిస్తూ పిటిషనరులు రెండో ప్రతివాది భర్త బంధువులని, వాళ్లు వేరు వేరు ప్రాంతాలలో నివసిస్తున్నారని మరియు 2007 సంవత్సరంలో రెండు నెలల స్వల్ప కాలం పాటు ఆమె తన భర్త ఇంట్లో గడిపినప్పుడు, మరియు సమస్యను చర్చించడానికి ఏ3 ఇంటికి వెళ్ళినపుడు అతను ఆమె చేతిని తాకాడని చెప్పడం మినహా ఆరోపణలన్నీ కేవలం తన భర్త పైనే చేసిందని విన్నవించారు. ఏ2 ఇంకా ఎ4కు సంబంధించినంత వరకు, పిటిషనరుల విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ పిటిషనరులు/ఎ2 ఇంకా ఎ4, రెండో ప్రతివాది అత్తవారింట ఉన్న రెండు నెలల్లో స్వల్ప కాలంలో ఆమెవంట సరిగా చేయలేదంటూ దుర్భాషలాడ్డం మినహా మారేతర ఆరోపణలూ లేవని నివేదించారు. అందువల్ల పిటిషనరులు/ఎ2, ఎ3 మరియు ఎ4 పైన

నేరారోపణకు సరిపడే ఎలాంటి ముఖ్యమైన ఆధారాలు లేకుండా కఠిన విచారణ అనుభవించేలా ప్రొసీడింగుల కొనసాగింపు శాసన ప్రక్రియకు దుర్వినియోగ పరచడమే అవుతుందంటూ ప్రొసీడింగులను రద్దు పరచాల్సిందిగా అభ్యర్థించారు

8. విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది ఈ క్రింది సుప్రీం తీర్పుల పైన ఆధారపడ్డారు.

1. ప్రీతిగుప్తా వర్సెస్ స్టేట్ ఆఫ్ జార్ఖండ్ [(2010)7 సుప్రీం కోర్టు కేసులు667]
2. గీతా మెహ్రోత్ర వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ [(2012)10 సుప్రీం కోర్టు కేసులు 74]
3. కె. సుబ్బారావు వర్సెస్ స్టేట్ ఆఫ్ తెలంగాణ [(2018014 సుప్రీం కోర్టు కేసులు452]
4. మీర్జా ఇక్బాల్ అలియాస్ గోలు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (2021 ఎస్.సి.సి. ఆన్ లైన్ ఎస్.సి.1251)
5. కహ్కశన్ కుసర్ అలియాస్ సోనమ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (2022 ఎస్.సి.సి. ఆన్ లైన్ ఎస్.సి.162)

9. విద్యావంతుడైన సహాయక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను వినిపిస్తూ నేరారోపణలకు సంబంధించి అభియోగాలు నమోదు చేయడానికి తగినంత సంచారం ఉందని, మరియు కేసును కొనసాగించడానికి ట్రయల్ కోర్టును అనుమతించాల్సింది గాను, ఆ కారణంగా పిటిషన్లు యోగ్యత లేనివిగా పరిగణిస్తూ వాటిని కొట్టి వేయాల్సిందిగా నివేదించారు.

10. అభియోగ పత్రంలోని ఆరోపణలను గనక పరిశీలించినట్లయితే ఎ1 రెండో ప్రతివాది భర్త, ఎ2 ఎ1 తల్లి. ఎ3 ఎ1 సోదరుడు మరియు ఎ4 ఎ1 సోదరుని భార్య అన్న విషయాలు వెల్లడవుతాయి. ఎ1 మరియు రెండో ప్రతివాది వివాహం 14-12-2006న ప్రకాశం జిల్లా, ఒంగోలు గాంధీ బజారులో గోల్డ్ మర్చెంట్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో జరిగింది. పెళ్లి వేళ రూ.10 లక్షలు, 25 తులాల బంగారం అడిగారు, కానీ సంప్రదింపులు జరిపిన మీదట వరకట్నం రూ.5 లక్షలు మరియు బంగారం 25 తులాలకు తగ్గించారు. రెండో ప్రతివాది తండ్రి వివాహ సమయంలో భారీగా ఖర్చు చేశారు. రెండో ప్రతివాది ఇంకా వివరిస్తూ .. ఎ1 ఇంకా ఆమె తిరుపతి వెళ్లి రెండో ప్రతివాది ఇంటికి తిరిగి వచ్చారు. ఆ తర్వాత నిందితుడు రెండో ప్రతివాది పట్ల అవిశ్వాసంతో అనుమానిస్తూ బెల్టుతో ఆమెను కొట్టడం మొదలు పెట్టాడు. రెండో ప్రతివాది ఇంకా వివరిస్తూ. 2007 ఫిబ్రవరి నెలలో ఆమె ఒంగోలులో అత్తమామల ఇంటికి వెల్లిందని, అప్పుడు కూడా వేధింపులు కొనసాగాయని చెప్పుకొచ్చింది. ఆమె మొదటి పిటిషనరుకు, ఇతర కుటుంబ సభ్యులకు విషయం వివరించింది. అయినా ఈ వ్యవహారంపై వాళ్లు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా రెండో ప్రతివాది వెల్లడించింది. ఇంతే కాదు, వాళ్లు అదనపు కట్నం తీసుకురావాలంటూ డిమాండ్ చేశారు. దాంతో రెండవ ప్రతివాది తండ్రి 20-04-2007న రూ.3 లక్షలు ఇచ్చాడు.

11. ఎ4 భర్త అయిన ఎ3 పైన ప్రధాన ఆరోపణ ఏమిటంటే, అతను ఆమె పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమెను బలవంతంగా ఒడిలోకి తీసుకుని ఆమెను తాకే ప్రయత్నం చేయడంతో ఆమె ప్రతి ఘటిస్తూ పారిపోయే ప్రయత్నం చేసింది. ఆమె ఈ విషయాన్ని ఎ1 మరియు తన మామ గారికి చెప్పగా వాళ్లు ఎ3 ఎ4ను పిలిపించారు. ఆ తర్వాత అందరూ

కలిసి ఆమె నోరు నొక్కి దయాదాక్షిణ్యం లేకుండా ఆమెను కొట్టారు. ఎ1 ఆమెను 28-02-2007న పుట్టింట్లో దింపేశాడు.

12. అభియోగ పత్రంలోని ఆరోపణలను రెండో ప్రతివాది, ఆమె తండ్రి ఇంకా ఇతర సాక్షుల వాంగ్మూలాలను కలిపినట్లయితే పిటిషనరు/ ఎ3 రెండో ప్రతివాది పట్ల సానుభూతి ప్రకటిస్తూ ఆమె చేతిని పట్టుకున్నట్లుగా ఒకే ఒక అభియోగం మాత్రమే ఆరోపించబడింది. 28-02-2007 తేదీకి ముందు జరిగిన ఆ ఘటనకు ఆమె ప్రతిఘటించింది. ఒకవేళ రెండో ప్రతివాది ఆరోపణలలో వాస్తవం ఉన్నట్లయితే, ఎ3 కి సంబంధించినంత వరకు, ఆమె సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుండడంతో ఎ3 రెండో ప్రతివాదిని లైంగికంగా వేధించిన 12-06-2007 నుంచి ఆమె మౌనంగా ఉండి పోయేది కాదు. భారతీయ శిక్షాస్మృతి (ఐపి సి)సెక్షన్ 354 కింద ఆరోపించబడిన సదరు నేరానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను ప్రాధమికంగా నిర్ధారించడం గాని సంతృప్తి పరచడం గాని చేయలేదు సరికదా ఇది ఒక కుట్ర పూరిత దురుద్దేశంతో చేసినట్లు తెలుస్తోంది.

13. ఒక పిటిషనరులు/ఎ2, ఎ3, ఎ4 ల పైన ఆరోపించబడిన అభియోగాల విషయాని కొస్తే, విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది వాదనలను వినిపిస్తూ నిజానికి వాళ్లు ప్రకాశం జిల్లా ఒంగోలు వాస్తవ్యులని తెలిపారు. అంగీకరింపదగినట్లుగా, ఫిర్యాదులో వివరించిన ప్రకారం రెండో ప్రతివాది 28-02-2007 నుంచి ఎ1 కు దూరంగా ఉంటోంది. ఆమెను పుట్టింట్లో వదిలేసిన రోజు పుట్టింట్లో వదిలివేయబడిన తర్వాత 16-03-2012న ఎ1 తనను పిలిచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించాడని ఆమె చేసిన ఒకే ఒక్క ఆరోపణ. అయితే పిటిషనరులను ఇరికించాలన్న ఉద్దేశంతో బహుశా కుటుంబంపై ఒత్తిడి పెంచడానికి ఈ ఆరోపణలు చేసినట్లు ప్రాధమికంగా తెలుస్తోంది.

14. జి.వి.రావు వర్సెస్ ఎల్.హెచ్.వి ప్రసాద్ [(2003)3 యస్.సి.సి.693] కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఒక తీర్పులో వ్యక్తం చేసిన విషయాన్ని ఈ దశలో *ప్రస్తావించడం సముచితం. 12వ* పేరాలో ఈ విధంగా పేర్కొన్నారు:

> *" ఇటీవలి కాలంలో వైవాహిక జీవితాలలో కలతలు వస్తున్నాయి. వివాహం అనేది ఒక పవిత్రమైన వేడుక. యువ జంటలు జీవితంలో స్థిర పడటం మరియు శాంతియుతంగా జీవనం గడపడమే దీని ముఖ్యోద్దేశం. కానీ వైవాహిక జీవితంలో అప్పుడప్పుడు హఠాత్తుగా చిన్నపాటి కలతలు వస్తుంటాయి. అవి భయానక నేరాలకు దారి తీయడమే కాకుండా కుటుంబ పెద్దలకు కూడా అందులో ప్రమేయం ఉండటంతో కౌన్సిలింగ్ తో సర్ధుబాటు చేసుకోగలిగిన వారు క్రిమినల్ కేసులో నిందితులుగా మారి నిస్సహాయులయ్యారు. వివాహ సంబంధ వాజ్యాలను ప్రోత్సహించకపోవడానికి, ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం లేని కారణాలు అనేకం ఉన్నాయి. అందుచేత పార్టీలు తమ తమ లోపాలను గురించి ఆలోచించి, వివాదాలను న్యాయస్థానంలో తేల్చుకునే బదులు పరస్పర ఒప్పందాల ద్వారా సామరస్యంగా పరిష్కరించు కోవచ్చు. అయితే అది ముగియడానికి సంవత్సరాల తరబడి పడుతుంది.*

*ఆ ప్రక్రియలో పార్టీలు వివిధ కోర్టులలో ఉన్న కేసుల పడే క్రమంలో తమ 'యవ్వనంలోని రోజులను కోల్పోతారు. "*

15. ప్రస్తుత కేసు వాస్తవాల విషయానికొస్తే అభియోగ పత్రంలోని అంశాలు మరియు సాక్షుల వాంగ్మూలాలు, ప్రథమ సమాచార నివేదికను వివరంగా పరిశీలించినట్లయితే, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 498-ఎ, వరకట్న నిషేధ చట్టం సెక్షన్లు 3 మరియు 4 కింద సమస్త నేరారోపణలు ఎ1కు వ్యతిరేకంగా ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. అది అట్లా ఉండగా, కుటుంబ సభ్యులు అనగా ఎ2 మరియు ఎ4 ఎ1 తల్లి మరియు మరదల్ని సాధారణ మరియు అనేక విధాలైన ఆరోపణలతో ఇరికించినట్లుగా కనబడుతోంది. సదరు నేరారోపణలలో వాళ్లు పోషించిన పాత్రకు సంబంధించి నిర్దిష్టమైన మరియు ప్రత్యేక ఆరోపణలంటూ ఏమి లేవు. అయితే అతను ఈ కోర్టు ఎదుట లేని కారణంగా ఎ1కు సంబంధించినంత వరకు, అతని పైన నేరారోపణల యధార్థతను ఈ కోర్టు పరిశీలించాల్సిన అవసరం లేదు. అయినప్పటికిని, పిటిషనరులకు సంబంధీంచినంతమటుకు, వాళ్ల పైన మోపబడిన నేరారోపణలు సాధారణ మైనవి మరియు ఒకే సారి సంబంధం లేని సర్వ ఆరోపణలు ఉండడంతో ప్రాసిక్యూషన్ అవసరం లేదు.

16. ప్రీతి గుప్తా (పైన పేర్కొన్న1) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా చెప్పింది:

32.భారతీయ శిక్షాస్మృతి *(ఐపిసి) సెక్షన్ 498-ఎ కింద ఈ ఫిర్యాదులు చాలా వరకు సరైన చర్చోప చర్చలు లేకుండా క్షణికావేశంలో చిన్న చిన్న విషయాలకే దాఖలు చేయడమన్నది సర్వ సాధారణమైన*

అనుభవం. ఇంతే కాదు, అ విశ్వసనీయమైన మరియు కుటిల భావంతో దాఖలు కాబడిన ఫిర్యాదులు అనేకం మనకు ఎదురు పడతాయి. అయితే అదే సమయంలో, వరకట్న వేధింపుల కేసుల సంఖ్య వేగవంతంగా పెరగడం కూడా ఆందోళన కరమైన విషయం.

37. ఈ కేసులో విడివడే ముందు, నిబంధన అంతటిని తీవ్రంగా పున:పరిశీలన జరపవలసిన అవసరం ఉందని మేము చెప్పదల చుకున్నాము. ఘటనలకు సంబంధించి అతిశయోక్త కథనాలు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులో ప్రతిబింబిస్తాయన్న విషయం కూడా అందరికి తెలిసిందే. అధిక ప్రభావం చూపే ధోరణి కూడా చాలా కేసులలో పెద్ద సంఖ్యలో ప్రతిబింబిస్తుంది. నేర విచారణలు సంబంధితులందరిని తీవ్రమైన బాధలకు గురి చేస్తాయి. చివరాఖరికి విచారణలో నిర్దోషిగా విడుదలైనా అవమానకరమైన దుశ్చర్య తాలూకు లోతైన మరకలను తుడిచేయలేకపోవచ్చు. దురదృష్టవ శాత్తు ఈ ఫిర్యాదులు న్యాయస్థానాలలో పెద్ద సంఖ్యలో వెల్లువేత్తడమే కాకుండా సమాజంలోని శాంతి, సామరస్యం ఇంకా సుఖ సంతోషాలను ప్రభావితం చేసే అపారమైన సామాజిక అశాంతికి దారితీస్తాయి. చట్ట సభలు ఆచరణీయ వాస్తవాలకు అనుగుణంగా స్పందించాలని ప్రస్తుతం ఉన్న చట్టాలకు తగిన

*మార్పులు చేయవల్సిన సమయం వచ్చింది. చట్ట సభకు సమాచారమిచ్చిన ప్రజాభిప్రాయాన్ని మరియు ఆచరణాత్మక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడం ఇంకా ప్రస్తుత చట్టంలోని నిబంధనలకు అవసరమైన మార్పులు చేయడం తప్పినిసరి. "*

మిర్జా ఇక్బాల్ అలియాస్ గోలు (పైన పేర్కొన్న4) కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా చెప్పింది:

*"అయినప్పటికీ ఇవ్వబడిన కేసులో ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) లో పేర్కొన్న నేరారోపణలో కుటుంబ సభ్యుల భాగస్వామ్యం సూచించే అంశాలు ఉన్నప్పటికీ, మేము తప్పుగా భావించకుండా అత్యంత జాగురూకతతో చేర్చడం సముచితంగా ఉంటుందని భావిస్తున్నాము, అది నేరం విచారణ నిమిత్తం (కాగ్ని జెన్స్) అన్యాయమే అవుతుంది కానీ ప్రముఖంగా మేము నొక్కి చెప్పదలచుకున్నది ఏమిటంటే ఒకవేళ ఉన్నఫళంగా ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నిందితునిపై నిర్దిష్టమైన ఆరోపణ బహిర్గతం చేయకపోయినట్లయితే ప్రత్యేకించి వైవాహిక కలహాలు తలెత్తే కారణంగా హెచ్చుగా సహోదరాదిపై ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)లో అపరాధిని యాంత్రికంగా విచారణకు*

*పంపడం చట్టపరమైన మరియు న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమే అవుతుంది. కాకపోతే ఆశించిన విధంగా ఆరోపించబడిన నేరం గురించి కోర్టును అంగీకరింపజేసేలా ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నిర్దిష్ట ఆరోపణలను వెల్లడించినట్లయితే ప్రధాన నిందితునికి చెందిన బంధువులపై ప్రాధమికంగా ఫిర్యాదు చేసిన భార్యకు వాళ్లు శారీరకంగాను, మానసికంగాను హింసించినట్లు కనుగొనబడని పక్షంలో ప్రధమ సంచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోర్టును ఒప్పించేలా చేస్తుంది. "*

17. విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది తన వాదనలను బలం చేకూర్చడానికి ఆధారపడిన పైన పేర్కొన్న సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల నుండి స్పష్టమయ్యే విషయం ఏమిటంటే కాపురాల్లో కలతలు వచ్చినప్పుడు భర్త తరపు బంధువులను సాధారణ మరియు ఏ మాత్రం సంబంధం లేని సర్వ ఆరోపణల ఆధారంగా తప్పుగా ఇరికించినట్లయితే, దాన్ని ఒకవేళ తనిఖీ చేయకుండా వదిలేస్తే అది శాసన ప్రక్రియ దుర్వినియోగానికి తెరతీసినట్లవుతుంది. ప్రస్తుత కేసులో, ఎ1 బంధువులు అనగా ఎ2, ఎ3 మరియు ఎ4 పైన నమోదైన ఏ మాత్రం సంబంధం లేని ఆరోపణల ఆధారం గాను మరియు నేరారోపణలో వారి ప్రమేయానికి సంబంధించి ప్రత్యేక దృష్టంతాలు లేకపోయినా వాళ్లు లాగబడడంతో నేరారోపణలో విచారణ కాఠిన్యం అనుభవించకుండా నివారించడానికి నేరారోపణలో వాళ్లే ప్రమేయం రద్దు చేయబడటానికి అర్హమైనవి.

18. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా, ఫిర్యాదులోని అభియోగాలు, ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్), అభియోగ పత్రం (చార్జ్ షీట్) ఇంకా సాక్షుల వాంగ్మూలాలలో చెప్పిన వాటి నుండి పిటిషనరులు/ఎ2,ఎ3,ఎ4 పైన ఆపాదించబడిన నేరారోపణల పైన చర్యలు తీసుకోవడానికి వాళ్ళ పాత్రపై తగినటువంటి స్పష్టమైన *ప్రాధమిక ఆధారాలు* లేవని మేము భావిస్తున్నాము.

19. కాబట్టి, ప్రస్తుత పిటిషనరులకు వ్యతిరేకంగా ప్రొసీడింగులు కొనసాగించడం ఖచ్చితంగా చట్ట ప్రక్రియను దుర్వినియోగ పరచచడమేనని ఈ కోర్టు అభిప్రాయ పడుతోంది. కావున, అందువల్ల, నేర శిక్షాస్మృతి (సిఆర్పిసి) సెక్షన్ 482 కింద ఈ కోర్టు దాని విచక్షణాధికారాలను వినియోగించడానికి మరియు పిటిషనరులు/ఎ2, ఎ3 మరియు ఎ4 లపైన తదుపరి చర్యలను రద్దు పరచడం ఈ కేసులలో సబబైన నిర్ణయమని భావించడమైనది.

20. ఫలితంగా, రెండు క్రిమినల్ పిటిషన్లలను అనుమతిస్తూ మియాపూర్ లోని కూకట్ పల్లి 9వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులోని పిఆర్సి నెంబరు. 123/2013లో నమోదు కాబడిన పిటిషనరులు/ఎ2, ఎ3 మరియు ఎ4లపై ఉన్న ప్రొసీడింగులను కొట్టివేయడమైనది. ఇతర పిటిషన్లు, ఏవైనా పెండింగులో ఉంటే, వాటిని ముగించడమైనది.

ఎ. సంతోష్ రెడ్డి, న్యాయమూర్తి

14.07.2022